క్లుప్తంగా

ఎస్పీకి రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు



నారాయణపేట రూరల్: జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్‌గౌతమ్‌ను మంగళవారం బ్రహ్మకుమారి సిస్టర్స్ కలిసి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు.. చేతికి రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. సోదరసోదరీమణుల బంధానికి రాఖీ పండుగ నిదర్శనమని, ప్రతి ఒక్కరూ రక్తసంబంధాలతోపాటు మానవీయ విలువలు కలిగి సమాజంలోని ఆడపిల్లలను తల్లి, చెల్లిగా చూడాలన్నారు. అనంతరం పలువురు పోలీసులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన ఎస్‌ఐకి శుభాకాంక్షలు

మాగనూర్: మండల ఎస్‌ఐగా బాధ్యతలు తీసుకున్న పి. అశోక్‌బాబు మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్‌గౌతమ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ మేరకు.. ఎస్పీ నూతన ఎస్‌ఐకి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో శాంతిభద్రతలు పరిరక్షిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని తెలిపారు.

ఆర్థికసాయం అందజేత



మరికల్: మండల కేంద్రానికి చెందిన ఎంకమోళ్ల నరసమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో మల్లికార్జున కుర్వ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. మరికల్‌కు చెందిన నరసమ్మ మృతిచెందారు. ఈ మేరకు.. ఆ సంఘం యువకులు, పెద్దలు కలిసి ఇంటింటికి తిరిగి రూ.66వేలను జమ చేశారు. ఈ మొత్తం నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో మల్లయ్య, రవి, మల్లేష్, రాములు, మల్లేష్, నర్సప్ప, నరేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



కోస్గి: బీజేపీ కోడంగల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి బంటు రమేష్ తల్లి అంజమ్మ మృతిచెందడంతో మంగళవారం ఎంపీ డీకే అరుణ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ మేరకు ఎంపీ స్థానిక నాయకులతో కలిసి బంటు రమేష్ స్వ గ్రామం నందారం గ్రామానికి వెళ్లి రమేష్‌తోపాటు అతని కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎంపీకి వినతి

మున్సిపల్ పరిధిలోని సంపల్లిలో పాఠశాల భవనం శిథిలావస్థకు చేరినందును నూతన భవన నిర్మాణం కోరుతూ ఎంపీ డీకే అరుణకు వినతి పత్రం అందజేశారు. పార్టీ నాయకులు శ్రీనివాస్‌తోపాటు గ్రామానికి చెందిన నాయకులు కోస్గికి వచ్చిన ఆమెను కలిసి భవన నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ తెలిపారు.

బదిలీపై వెళ్తున్న ఏఈఓకి సన్మానం



ఊట్కూరు: మండలంలోని ఎడివెల్లిలో ఏఈఓగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న కల్పనకు మంగళవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఆమెకు శాలువాతో సన్మానించి ఆమె రైతులకు అందిచిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శిరీష, మల్లేష్, గ్రామస్తులు మల్లారెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, రమేశ్‌గౌడ్, రాజుగౌడ్, శ్రీనివాసులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల అందజేత

మరికల్: మండలంలోని జిన్నారం యూపీఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాజేశ్వర్‌రెడ్డి జ్ఞాపకార్థకంగా ఆయన భార్య అంగన్‌వాడీ కార్యకర్త రాధ టై బెల్టులతోపాటు ఐడీ కార్డులను అందజేశారు. మంగళవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు బాలనారాయణ, జ్యోతి, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.



వాగులను దాటేదెలా?

- లోలెవల్ వంతెనలతో ఇబ్బందులు
- చిన్నపాటి వర్షాలకే రాకపోకలకు అంతరాయం
- హైలెవల్ వంతెనలు నిర్మించాలని ప్రజల వేడుకోలు



వాడ్వట్ - అడవిసత్యారం లోలెవల్ బ్రిడ్జిపై పారుతున్న నీరు (ఫైల్)

మాగనూర్: మండలంలోని పలు గ్రామాల మధ్య నిర్మించిన లోలెవల్ వంతెనలతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. వర్షాలు కురిసినప్పుడు రాకపోకలకు ఆటంకం లేకుండా హైలెవల్ వంతెన నిర్మించాల్సిన అధికారులు.. లోలెవల్ వంతెనలు నిర్మించడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మండలంలోని అడవిసత్యారం - మందిపల్లి, వర్కూర్ -మాగనూర్, నేరడగం -మక్తల్ గ్రామాల మధ్య రోడ్లపై లోలెవల్ వంతెనలు నిర్మించారు. కానీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఎత్తు పల్లాలను పట్టించుకోకుండా వంతెన నిర్మాణం చేపట్టడంతో చిన్నపాటి వర్షానికే బ్రిడ్జిలపై నుంచి వరదనీరు ప్రవహిస్తుంది. దీంతో వరదలు వచ్చినప్పుడల్లా ఆయా గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించిపోతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉండగా రోడ్డు వేడల్పు చిన్నగా ఉండటం, వాహనాలు తిరిగి వెళ్లడానికి వీలు కాకపోవడంతో వరద ఉధృతి తగ్గే వరకు అక్కడే ఉండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని పలువురు వాపోతున్నారు.

ప్రజలకు తప్పని తిప్పలు..

వాడ్వట్ - అడవిసత్యారం గ్రామాల మధ్య సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నీటితోపాటు, చిన్న పాటి వర్షానికే వరదనీరు బ్రిడ్జిపై నుంచి వెళ్తుంది. వాడ్వట్, అడవిసత్యారం గ్రామాల మధ్య విద్యార్థులు, కార్మికులు, ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు. వరద వచ్చిన కొద్దిరోజులు ఇంటికే పరిమితం కావాల్సి వస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లోలెవల్, ఇరుకు వంతెనలను తొలగించి ఎగువ వంతెన (హైలెవల్ వంతెన) నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

ఎవరూ పట్టించుకోవడం లేదు..



లోలెవల్ వంతెనలతో వరదలు వచ్చినప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వంతెనలు పున:నిర్మించాలని పలుమార్లు విన్నవించిన ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన వంతెనల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాం

- బసంత్‌రెడ్డి వడ్వాట్, గ్రామస్తుడు

త్వరలోనే నిర్మిస్తాం..



లోలెవల్ వంతెనలతో చాలా గ్రామాలు జలదిగ్బంధం అవుతున్నాయనేది వాస్తవమే. అయితే ప్రస్తుతం హైలెవల్ వంతెన నిర్మాణానికి సరిపడా నిధులు మంజూరు కాలేదు. అయితే ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తున్నాం. నిధులు మంజూరైై వెంటనే పనులు ప్రారంభిస్తాం.

- మారుతి, ఇన్‌చార్జి పంచాయతీరాజ్ ఏఈ

ఎమ్మెల్యే పదవీ బాధ్యతను పెంచింది..



నారాయణపేటలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి

నారాయణపేట: నియోజకవర్గ ప్రజలు తనకు ఇచ్చిన ఎమ్మెల్యే పదవి మరింత బాధ్యతను పెంచిందని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మెట్రో ఫంక్షన్‌హాల్‌లో పార్టీ నాయకులు, అభిమానుల, మధ్య ఆమె జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈమేరకు..ఆమె మాట్లాడుతూ.. తన జన్మదినం సందర్భంగా తనపై చూపిస్తున్న ప్రజల ప్రేమాభిమానాలు వెల కట్టలేనిదన్నారు. రాబోయే నాలుగేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొకటిగా పరిష్కరించుకుంటూ వెళ్తానన్నారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేశారు. అంతకుముందు సాయి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే ఆమె జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మున్సిపల్ చైర్మన్ గందే అనసూయ శాలువాతో సన్మానించారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరినారాయణ్ భట్టాడ్ ఆధ్వర్యంలో పలుసేవ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్,ఎ పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎండీ సలీం, మాజీ ఎంపీపీ సదాశివారెడ్డి,



మరికల్‌లో..

కాంగ్రెస్ యువజన జిల్లా అధ్యక్షుడు కోట్ల రవీందర్ రెడ్డి, నాయకులు ఎండీ గౌస్, మనోహర్‌గౌడ్, వివిధ మండలాల అధ్యక్షుడు నరహరి, బాల్ రెడ్డి, వీరన్న, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చౌరస్తాలో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. కేక్‌కట్ చేసి పంచి పెట్టారు. సూర్యమోహన్‌రెడ్డి, వీరన్న, కృష్ణయ్య, హరీష్, రామకృష్ణ, ఆంజనేయులు, చెన్నయ్య, రఘు, రాములు, వినితమ్మ, ఆనంద్‌కుమార్, గోపాల్, రామకృష్ణరెడ్డి, కుర్మయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ: నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పర్ణికారెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్‌స్టాండ్ వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు కేక్ కట్‌చేసి పంచి పెట్టారు.

కనులపండువగా ఆరాధనోత్సవాలు



స్వామివారికి అభిషేకం చేస్తున్న అర్చకులు

నారాయణపేట రూరల్: పట్టణంలోని రాఘవేంద్ర స్వామి ఆలయంలో ఆరాధనోత్సవాలు కనుల పండువగా కొనసాగాయి. మంగళవారం కార్యక్రమంలో భాగంగా ఉదయం స్వామివారికి సుప్రభాతం, మహాపూజ, అస్తోదకం, అలంకరణ చేపట్టారు. స్వామివారి ఉత్సవమూర్తితో భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు. జ్యోతిష్య పండితులు విద్వాన్ అనిల్ దేశాయి ముఖ్య అతిథిగా హాజరై ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. కార్యక్రమంలో అర్చకులు నర్సింహాచారి, ధరణీధర్, శేషు, నర్సింహ, నారాయణరావు, వేణు, ప్రహ్లాద్, సంజీవ్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు



ఊట్కూరు: ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను త్వరలో సాధిస్తామని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, జనార్దన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని చిన్నపొర్ల, ఊట్కూరు, పులిమామిడి, ఎడివెల్లి, కొల్లూరు, పెద్దపొర్ల తదితర గ్రామాల్లో పాఠశాలలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. ఏకీకృత సర్వీసు రూల్స్ విషయమై పీఆర్‌టీయూ నాయకులు సీఎం రేవంత్ దృష్టికి తీసుకపోగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సంఘం ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, నాయకులు అనిల్‌కుమార్, ఆనంద్ పాల్గొన్నారు.

వైభవంగా చౌడేశ్వరి ఉత్సవాలు



నారాయణపేటలో అఖండజ్యోతుల ఊరేగింపు చేస్తున్న భక్తులు



మద్దూర్‌లో..

నారాయణపేట రూరల్: పట్టణంలోని బ్రాహ్మన్‌వాడీ చౌడేశ్వరీ ఆలయ ఆధ్వర్యంలో మంగళవారం అమ్మవారి అఖండజ్యోతుల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొగట వీరక్షత్రియ సమాజం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై మేళతాళాలు, భజనా సంకీర్తలతో పట్టణ పురవీధుల గుండా శోభాయాత్ర చేపట్టారు. అంతకుముందు ఆలయంలో మహామంగళహారతి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాద వితరణ చేపట్టారు. భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

మద్దూరు: మండల కేంద్రంలోని తొగుట వీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో చౌడేశ్వరీదేవి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయం నుంచి జ్యోతుల ఊరేగింపు నిర్వహించారు. ఈ మేరకు.. భజనలు, భక్తులు చేసినా కత్తుల విన్యాసం చూపరులను అలరించాయి. ఊరేగింపు పాతబస్టాండ్, గ్రామా పంచాయతీ మీదుగా కొనసాగింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నర్సింహులు, మహదేవ్, విఠల్, రథేష్, బిచ్చయ్య, రాము, రవి, బాల్‌రాజ్, రామకృష్ణ, బిచ్చయ్య పాల్గొన్నారు.

ప్రయాణికులతో బస్టాండ్ రద్దీ

మరికల్: రాఖీ పండుగ సందర్భంగా స్వస్థలాలకు వచ్చి, తిరిగి వారి నివాసాలకు వెళ్లే ప్రయాణికులతో మంగళవారం మరికల్ బస్టాండ్ పూర్తిగా రద్దీగా మారింది. ఉదయం నుంచే బస్టాండ్‌లో ప్రయాణికులతో కిక్కిరిసింది. బస్సులు వచ్చినవి వచ్చినట్లుగా నిండిపోవడంతో చాలామంది ప్రయాణికులు



బస్సులో నిలబడే వారి గమ్యస్థానాలకు వెళ్లారు. కొందరు ప్రైవేట్ వాహనల్లో తమ సొంత గ్రామాలకు తరలివెళ్లారు.

ఫిర్యాదుల కోసం నోడల్ అధికారుల నియామకం

కోస్గి: ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ పథకంలో రుణాలు మంజూరు కాని రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుని పరిష్కరించేందకు మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించారు. కోస్గి మండలానికి ఏఓ రామకృష్ణ, (ఫోన్ నంబర్ :7288894351), స్థలం కోస్గి వ్యవసాయ అధికారి కార్యాలయం, గుండుమాల్ మండలానికి భక్తిమళ్ల ఏఈఓ నరేందర్, (ఫోన్ నంబర్ : 6305917198), స్థలం గుండుమాల్ రైతు వేదిక, మద్దూర్ మండలానికి ఏఈఓ శ్రవణ్‌కుమార్, (ఫోన్‌నంబర్: 6305828972), స్థలం మద్దూర్ వ్యవసాయ అధికారి కార్యాలయం, కొత్తపల్లి మండలానికి లింగల్‌చెడ్ ఏఈఓ మోహన్‌రెడ్డి, (ఫోన్ నంబర్: 6305821651), స్థలం కొత్తపల్లి వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆయా మండలాల నోడల్ అధికారులు సూచించారు. రుణమాఫీ రాని రైతులు పట్టాపాస్‌బుక్, బ్యాంక్ రుణం వివరాలు, ఆధార్‌కార్డు పత్రాల జిరాక్స్‌లతో ఆయా మండలాల నోడల్ అధికారులను కలిసి అందజేయాలని సూచించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..

నారాయణపేట రూరల్ : వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ శివశంకర్ హెచ్చరించారు. మంగళవారం రాత్రి పట్టణంలోని శ్రీ సత్యనారాయణ చౌరస్తాలో ఎస్‌ఐ వెంకటేశ్వర్లుతో కలిసి ఆకస్మికంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. కారు అద్దాలకు బ్లాక్ ఫిలీం ఉపయోగించొద్దని, ఎంవీ యాక్ట్ ప్రకారం రూ.735 జరిమానా ఉంటుందన్నారు. ప్రతీ వాహనానికి నంబర్‌ప్లేట్ తప్పనిసరిగా ఉండాన్నారు. నిబంధనల ప్రకారమే నంబర్ ప్లేట్ ఏర్పాటు చేయాలని, ఇష్టారీతిగా ఉండరాదని సూచించారు. వాహనాలను రోడ్లపై ఇష్టారీతిగా పార్కింగ్ చేయరాదన్నారు. సరియైన పత్రాలు లేక, నంబర్‌ప్లేట్స్ లేని 10 ద్విచక్రవాహనాలు సీజ్ చేశారు.



నారాయణపేటలో వాహనాలు తనిఖీ చేస్తున్న సీఐ శివశంకర్

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మాగనూర్‌లో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ నాగజ్యోతి



ధన్వాడలో..

మాగనూర్: మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రపంచ దోమల దినోత్సవం కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి నాగజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దోమల నివారణపై అవగాహన కల్పించారు. ఈ మేరకు.. ఆమె మాట్లాడుతూ.. దోమకాటుతో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య వంటిరోగాలు వస్తాయని పేర్కొన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు సుధా, ఆశా కార్యకర్తలు రేణుక, సరిత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ: దోమల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని వైద్య అధికారి డాక్టర్ కీర్తి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. దోమలతో మలేరియా, డెంగీ చికెన్‌గున్యా ఫైలేరియా తదితర వ్యాధులు వస్తాయని తెలిపారు. తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ అశోక్‌కుమార్, కతలప్ప, ఏఎన్‌ఎం ఆశమ్మ, ప్రిన్సిపల్ ఉమాదేవి, గంగమ్మ పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి



మక్తల్‌లో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తదితరులు

మక్తల్: మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలను చిరస్మరణీయమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఈమేరకు.. చౌరస్తాలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బి. నర్సింహులు, పట్టణ అధ్యక్షుడు బోయేరవి, గోవర్ధన్, నారాయణ, గుంతలిరవి, ఆనంద్, ఓబులేష్, రాజేందర్, కట్టవెంకటేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల ఏర్పాటు..

ప్రమాదాలు నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలో కృష్ణా చెక్ పోస్టు నుంచి గుడిగండ్ల శివారు వరకు నేషనల్ హైవే రోడ్డుకు సంబంధించి హైమాస్ట్ లైట్లు, స్పీడ్ బ్రేకులను ఏర్పాటు చేసేందుకు డీఈ, ఏఈలతో మాట్లాడారు. ఆయనతోపాటు సీఐ చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ చంద్రకాంత్‌గౌడ్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పట్టణంలో రాఘవేంద్రకాలనీకి చెందిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుమారుడు అమృతగౌడ్ తమిళనాడులో ఆదివారం రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందారు. మంగళవారం ఆయన మృతదేహానికి మక్తల్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమయాత్రలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని పాడె మోసారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, చిట్టెం సుచరిత, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎంపీపీ వనజ తదితరులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కోస్గి: భారత దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. స్థానిక పార్టీ కార్యాలయంలో రాజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కేక్ కోసి పంచి పెట్టారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు వార్ల విజయ్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు, నాయకులు అన్న కిష్టప్ప, నరేందర్, కోడిగంటి హరి, నాగులపల్లి నర్సింహులు, భానునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విఘ్నేశ్వర్‌రెడ్డి, సూర్యప్రకాశ్‌రెడ్డి, కొక్కు శంకర్, బషీర్ అహ్మద్, మోహన్‌రెడ్డి, గోపాల్ రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని మంగళవారం భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి పంచి పెట్టారు. మండల అధ్యక్షుడు వీరన్న, హరీష్, సూర్యమోహన్‌రెడ్డి, కృష్ణయ్య, ఆంజనేయులు, గోపాల్, చెన్నయ్య, రామకృష్ణ, గోవర్ధన్, రామకృష్ణరెడ్డి పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..



మరికల్‌లో..



కోస్గిలో..

అర్హులకు రుణమాఫీ చేయాలి..

నారాయణపేట: ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో డివిజనల్ వ్యవసాయ అధికారి హైమవతికి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు.. రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్యగౌడ్ మాట్లాడుతూ.. అర్హులు చాలా మందికి రుణమాఫీ కాలేదని, రేషన్ కార్డుని ప్రామాణికం తీసుకోకుండా మాఫీ చేయాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షలను రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రైతు సంఘం నాయకులు మహేష్, శివప్ప, బాల్‌రాం పాల్గొన్నారు.



వ్యవసాయ అధికారి హైమవతికి వినతి అందిస్తున్న నాయకులు

లో కెనాల్‌కు గండి..

మక్తల్: మండలంలోని దాసర్‌దొడ్డి గ్రామ శివారులో సంగంబండ రిజర్వాయర్ నుంచి వచ్చే లోలెవల్ కెనాల్‌కు సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి గండిపడింది. భారీ వర్షం కురవడంతో రైతుల పంట పొలాలకు చేరిన నీరు వృథాగా పోతున్నాయి. అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి వెంటనే మరమ్మతు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.